జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 7-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 240 పేజీలు: 4 వెల : రూ.7



# సిక్కోలుకు.. కీలక ప్రాజెక్టు



✳ ఫలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కృషి ✳ దోలా-పోలాకి-నౌపడ (డీఎన్పీ) రోడ్డు విస్తరణకు కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఆమోదం ✳ 56 కిలోమీటర్ల విస్తరణ పనులకు రూ.103.20 కోట్లు కోటాయించిన కేంద్రం ✳ ఆంపురం - ఘతిమికుండాపురం మధ్య 11 కిలోమీటర్ల అభివృద్ధికి 23 కోట్లు కేటాయింపు ✳ నరసన్నపేట, టెక్కలి, పలాస నియోజకవర్గాలకు ఎంతో ప్రయోజనకరం ✳ ఉద్దానం - సముద్ర తీరం - జాతీయ రహదారి మధ్య బలమైన అనుసంధానం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 (వార్త):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషితో జిల్లాలో మరో రోడ్డు ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. ఉద్దానం - సముద్ర తీరప్రాంతం - జాతీయ రహదారి మధ్య బలమైన అనుసంధానం ఏర్పడనుంది. జిల్లాలోని కీలకమైన నరసన్నపేట - టెక్కలి - పలాస నియోజకవర్గాల మధ్య విస్తరించి ఉన్న డోలా - పోలాకి - నౌపడ రోడ్డును విస్తరించాలని ఆయన వివిధ సందర్భాల్లో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన అధికారులు.. డీఎన్పీ రోడ్డును 16వ నంబర్ జాతీయ రహదారితో అనుసంధానం చేసేలా నిధులు మంజూరు చేయడంతో పాటు 67 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులకు రూ.126.20 కోట్లు కేటాయించింది. జాతీయ రోడ్డు నిర్మాణ నిధుల నుంచి వీటిని మంజూరు చేయడంతో పాటు టెండర్ ప్రక్రియ పూర్తయిన 24 నెలల్లోగా పనులు పూర్తి చేయాలని నోటిఫికేషన్ జారీ చేశారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఈ డిమాండ్ కార్యరూపం దాల్చడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌కు నిదర్శనం..

జిల్లాలోని డోలా - పోలాకి - నౌపడ రోడ్డు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరుపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఎన్నికల ముందు జిల్లా ప్రజలకు ఇచ్చిన మరో ప్రధానమైన హామీ నిలబెట్టుకున్నామని గుర్తు చేశారు. నిర్మాణాలు పూర్తయితే.. జిల్లాకు మరో మణిహారంగా నిలువనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూలపేట పోర్టు, సమీపంలోనే మరో ఎయిర్ పోర్ట్ రానున్న నేపథ్యంలో ఈ రోడ్డు ఎంతో కీలకంగా మారనుందని తెలిపారు. ఉద్దానం వాసులు, మత్స్యకారులకు రవాణా సదుపాయాలు మెరుగు పడటంతో పాటు వారి ఉత్పత్తులకు సరైన మార్కెట్ లభించి, ఆదాయ మార్గాలను మెరుగు పరచవచ్చని వివరించారు.

# మోదీ కనుసన్నల్లోనే.. ఏపీలో పాలన

✳ డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ గొప్పలు ✳ రాష్ట్రానికి చేసిందేమి లేదు ✳ ప్రధానిని చూసి పవన్ భయపడుతున్నారు ✳ మరో పోరాటానికి సమయం ఆసన్నం ✳ అల్లూరి స్ఫూర్తితో ఉద్యమించాలి ✳ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ✳ సిక్కోలులో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6 (వార్త):** ప్రధాని మోదీ కనుసన్నల్లోనే రాష్ట్రంలో పాలన సాగుతోంది.. పవన్ కల్యాణ్ మోదీ, అమిత్ షాలకు భయపడి.. వారికి సలాం కొడుతున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు భృతి ఇవ్వలేదు. రైతు భరోసా లేదు.. తల్లికి వందనం ఇవ్వలేదు.. ఆశా కార్యకర్తలకు జీతాల్లేవు.. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ గొప్పలు చెప్పడమే తప్ప.. ఆ వేగం కనిపించట్లేదు.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోంది.. అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల్లో భాగంగా గురువారం ఆర్ట్స్ కళాశాల రోడ్డు సమీపంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని చెబుతున్నారని, చంద్రబాబు చేస్తున్నది కూడా అప్పులేకదా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి రూ.3 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి అమిత్ షా చెబుతున్నారు.. ఆ నిధులతో ఏం చేశారో చెప్పాలన్నారు. పెట్టుబడు దారులు, కార్పొరేట్ శక్తుల నుంచి ఈ దేశాన్ని యువతే రక్షించాలన్నారు. మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అల్లూరి పోరాట స్ఫూర్తితో యువత ఈ దేశంలో పెద్దఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ మాట్లాడుతూ దేశాన్ని కేంద్రంలోని బీజేపీ విభజించి పాలిస్తుందన్నారు. ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ ఈ ప్రభుత్వాలు డబుల్ ఇంజన్ సర్కార్లు కాదని, బుల్డోజర్ సర్కార్లని విమర్శించారు. నాగావళి, వంశధార సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయకుండా ఒడిశాతో ఉన్న నీటి సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షుడు ప్రదీప్ మాట్లాడుతూ బీజేపీ పాలనలో ఆదివాసులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం శ్రీనివాస్ పలు విప్లవ గీతాలు ఆలపించారు. ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారా యణమూర్తి, ఆహ్వాన కమిటి నాయకులు చాపర సుం దరలాల్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.




# అతివేగం.. కాటేసింది

✳ హైవేపై డివైడర్‌ను ఢీకొట్టిన బైక్.. ✳ స్పాట్‌లో ఇద్దరు దుర్మరణం ✳ రెండు కుటుంబాల్లో విషాదం

**శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 6 (వార్త):** ఎచ్చెర్ల మండలం చిలకపాలెం జాతీయ రహదారికి సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లాకు చెందిన ఇద్దరు స్నేహితులు ప్రాణాలు కోల్పోయారు. ఒకపక్క దట్టంగా పొగమంచు, మరోపక్క అతివేగం రెండు ప్రాణాలను బలిగొంది. ఎచ్చెర్ల ఎస్ఐ సందీప్



తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం నగరం ఫాజుల్‌బేగ్‌పేటకు చెందిన దీర్ఘాసి కార్తీక్(21) తన ద్విచక్రవాహనంపై చౌదరి సత్యనారాయణ కాలనీలో ఉంటున్న స్నేహితుడు పండా తరుణ్(19) ఇంటికి బుధవారం రాత్రి 9 గంటల సమయంలో వెళ్లాడు. అక్కడి నుంచి వారిద్దరూ కలిసి ద్విచక్రవాహనంపై అరిణాం అక్కివలస జంక్షన్ సమీపంలోని ఓ దాబాలో భోజనం చేశారు. అనంతరం తిరిగి శ్రీకాకుళం వస్తుండగా రాత్రి ఒంటి గంట సమయంలో చిలకపాలెం సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. రోడ్డు కనిపించకపోవడంతో డివైడర్‌ను ఢీకొట్టారు. స్పాట్‌లోనే వారిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. అతివేగం, పొగమంచు కారణంతో ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు గుర్తించారు. తరుణ్ తండ్రి చిట్టిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చేతికొచ్చిన కుమారులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది.



## 55 మందికి కంటి పరీక్షలు...

**వంగర, ఫిబ్రవరి 6(వార్త):** స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారం తో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం తనిఖీ బృందం వారిచే గురువారం నాడు వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఎస్ జాక్సన్ 55మందికి కంటి తనిఖీలు జరపగా వీరిలో 38 మంది ఐ ఓ యల్ కీటరెక్ట్ ఆపరేషన్ కు ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్య క్రమం లో వివేకమాస్టర్ ప్రిన్సిపాల్ బెవర ఈశ్వరా రావు, ఎంపీటీసీ ప్రతినిధి కడగల పారినాయుడు, శీలంకి చక్రపాణి,స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సాదెం వెంకటరమణ మరియు శంకర్ ఫౌండేషన్ క్యాంపు ఇంచార్జి సిహెచ్ వెంకటరమణ, స్పందన సభ్యులు బి గణపతి పాల్గొన్నారు.




# సర్వైకల్ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి

**- ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు దానేటి శ్రీధర్**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6(వార్త):** నేటి ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానంలో ప్రతీ మహిళ సర్వైకల్ వాక్సిన్ వేసుకోవడం తప్పనిసరిగా మారిందని ప్రముఖ గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ డే సందర్భంగా విద్యార్థినులకు జెమ్స్ ఆసుపత్రి వైద్యులతో కలసి డాక్టర్ దానేటి శ్రీధర్ గర్భాశయ క్యాన్సర్ పై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి రెండు నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ క్యాన్సర్‌తో మరణిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా, గర్భాశయ క్యాన్సర్‌కు సంబంధించిన కొత్త కేసులు ఆందోళనకరమైన రేటుతో పెరుగుతున్నాయని వివరించారు. అయినప్పటికీ గర్భాశయ క్యాన్సర్‌కు ప్రధాన కారణమైన హ్యూమన్ పాపిల్లోమావైరస్ కి వ్యతిరేకంగా సాధారణ టీకాలు వేయడం వల్ల చాలా కేసులను నివారించవచ్చునని వివరించారు. గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ , చికిత్సతో కలిపినప్పుడు, హెచ్‌పీవీ టీకాలు ఈ ప్రాణాంతక వ్యాధిని తొలగించే మార్గంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. 130 కి పైగా దేశాలు ఇప్పటికే హెచ్‌పీవీ వ్యాక్సిన్‌లను మహిళలు వేసుకుంటున్నారన్నారు. గర్భాశయ క్యాన్సర్ రాకుండా 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్క మహిళ ఈ వ్యాక్సిన్‌ను



తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 100 మంది విద్యార్థినులకు సర్వైకల్ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందజేస్తానని డాక్టర్ దానేటి శ్రీధర్ హామీనిచ్చారు. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ వారు సర్వైకల్ వ్యాక్సిన్ రూ.1500 కే వేస్తానని చెప్పారు. డాక్టర్ శ్రీధర్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మీమీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని మిమ్మల్ని వసతి గృహాల్లో ఉంచి చదివిస్తున్నారని, వారి ఆశలు వమ్ము చేయవద్దని సూచించారు. ప్రేమ పేరిట విద్యార్థినులు మోసపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తద్వారా తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని ఇది మంచిది కాదన్నారు. ముందుగా జీవితంలో స్థిరపడిన తరువాతే ప్రేమ, పెళ్లికి అవకాశం ఇవ్వాలని విద్యార్థినులను సూచించారు. యుక్తవయసులో ప్రేమ ఒక్కటే జీవితం కాదని మిమ్మల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులను కూడా ప్రేమిస్తే ఆ ప్రేమ విలువ మీకు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ ఆసుపత్రి వైద్యులు రామారావు, ప్రిన్సిపల్ డాక్టర్ సూర్యచంద్రరావు, డాక్టర్ అరవింద్, వై రవికుమార్, డాక్టర్ రామారావు, నీరజ, జువాలజీ ఇన్‌చార్జ్ విభాగాధిపతి ఐ హైమపద్మజ పాల్గొన్నారు.



## అన్న క్యాంటీన్‌లో పదార్థాలు సంతృప్తికరం

**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** అన్న క్యాంటీన్‌లో పదార్థాలనీ సంతృప్తికరంగా ఉన్నాయని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ అన్న క్యాంటీన్లో, శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా కాశిబుగ్గ ఓల్డ్ బస్టాండ్ రోడ్లో గల కాలువలో పూడికలు తొలగించడం పర్యవేక్షించారు. కేటీ రోడ్లో జీడిపప్పు సెంటర్ వద్ద క్లీనింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, పబ్లిక్ నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు పలాస మొగిలిపాడు రోడ్లో గల సాయి కృష్ణ మోడరన్ రైస్ మిల్ నుండి వెదజల్లుతున్న కాలుష్యం విషయమై అక్కడ ఉన్న యాజమాన్యానికి తగు సూచనలు చేయడం జరిగింది. రెగ్యులర్ విజిట్లో భాగంగా కాశీబుగ్గ పాత బస్టాండ్ రోడ్లో గల అన్న క్యాంటీన్ కూడా బ్రేక్ ఫాస్ట్ టైం లో తనిఖీ చేసి క్వాలిటీ ని కూడా తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇంచార్జ్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, మోహన్ రావు, సోమేశ్వరరావు, గణేషు మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులందరూ అప్రమత్తంగా ఉండాలి



**భామిని, ఫిబ్రవరి 6(వార్త):** భామిని మండలంలోని కొసలి గ్రామం పరిసరాల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి. ఈ క్రమంలో కొసలి సమీపంలోని తోటలులో ఏనుగులు ఒక్కసారిగా హడావిడి చేశాయి. ఈ నేపథ్యంలో కొసలితో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు. రైతులు పొలాలకు, తోటలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏనుగులను రెచ్చగొట్టే విధంగా నడుచుకోవద్దని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు.

## ఎంఎల్ఏ శిరీషాను కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** శ్రీకాకుళం జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన మందస మండల అధ్యక్షుడు తెలుకుల సురేష్‌ను ఆమెకు పరిచయం చేశారు. నియోజకవర్గ సమస్యలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు సమస్యలు, నామినేటెడ్ పదవులు గురించి చర్చించారు. సహకారం పార్టీ నేతలపై ఉండాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గౌతు శిరీష కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి తప్పని సరిగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారని సురేష్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, జిల్లా నాయకులు కొర్రాయి బాలకృష్ణ, పూర్వపు మందసా మండల అధ్యక్షుడు పొందర దుదిష్టి, రాజు, వెంకటరావు, గుంట అప్పారావు, లక్ష్మణ్, చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భామినిలో ముమ్మరంగా వరినాట్లు

**భామిని, ఫిబ్రవరి 6(వార్త):** భామిని మండలంలోని బత్తిలి, కాట్రగడ(బి), బొమ్మిక, గురండి, బిల్లుమడ, నులకజోడు, సింగిడి, పసుకుడి, గ్రామాలలో రైతులు ముమ్మరంగా వరినాట్లు మొదలుపెట్టారు. మండలంలోని రైతులు ప్రతి ఏటా వేసవిలో వరి పంటలు వేసి పండిస్తుంటారు. రైతులకు విద్యుత్ మోటార్ పంపుసెట్లే ఆధారం. వరుణుడి కరుణ లేకపోయినా తగినంత పంట చేతికొచ్చేలా శ్రమిస్తామని రైతులు అంటున్నారు.



# మహిళా సంఘ పద్దులు పరిశీలించిన ఏపీఎం



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** మందస మండల పరిధిలోగల అన్ని గ్రామాల్లో కూడా మహిళా సంఘాల పనితీరు, పుస్తక నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బాలిగాం పంచాయతీలో గల రంగనాథపురం గ్రామంలో స్వయం శక్తి సంఘాల పనితీరును పరిశీలిస్తూ, అక్కడ రెండు స్వయం శక్తి సంఘాల పని తీరు, పొదుపు అప్పుల నిర్వహణను పరిశీలించారు. సభ్యుల పొదుపు రూ.2లక్షలే ఉన్నప్పటికీ, సంఘం కార్పస్ సంగ్రహ పట్టికలో నాలుగు లక్షల పైబడి ఉన్నందుకు ఆ సంఘాలను ప్రశంసించారు. అన్ని గ్రామాల్లో కూడా సంఘం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు వారు దాచుకున్న పొదుపు డబ్బులు, ఇంటర్నల్ లెండింగ్ ద్వారా సభ్యుల అవసరమేరకు ఎంత అప్పులు ఇచ్చుకున్నారు.? అవి వడ్డీతో సహా వసూలు చేసుకుంటున్నారా.. లేదా.. పుస్తకాల్లో సరిగా నమోదు అవుతుందా, లేదా.. సంబంధిత బుక్ కీపర్లు/వి.వో.ఏ.లు ఎంతవరకు బాధ్యత వహిస్తున్నారు అన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు వివరించారు. సంబంధిత క్లస్టర్ కోఆర్డినేటర్ల పర్యవేక్షణ ఎలా ఉంది? అని అన్ని కోణాల్లో పరిశీలిస్తూ, కమ్యూనిటీ ఆడిటర్లతో ప్రతి సంఘాన్ని తప్పనిసరిగా ఆడిట్ చేయించి వారి లెక్కలను వివరంగా పుస్తకాల్లో నమోదు చేసుకొని, సభ్యులకు వివరించాలని సూచించారు. సంఘం తీసుకున్న రుణాలను ఏ విదమైన ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు అన్న విషయాన్ని పరిశీలిస్తూ, ఏ విధమైన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టని సభ్యులకు ఎక్కువ మొత్తంలో రుణాలను ప్రోత్సహించవద్దని సంబంధిత సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో వి.వో.ఏ. మోహినితోపాటు, క్లస్టర్ కోఆర్డినేటర్ మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాత వైద్యునితో సమానం

**- సమగ్ర శిక్ష సిఎంఓ పేడాడ.ప్రభాకర రావు**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6(వార్త):** రక్తదాత వైద్యునితో సమానమని, ప్రాణాలు కాపాడేది వైద్యుని తరువాత రక్తదాతలేనని సమగ్ర శిక్ష సిఎంఓ పేడాడ.ప్రభాకర రావు గురువారం అన్నారు. స్థానిక రిమ్స్ హాస్పిటల్ దారిలోగల లైన్స్ రక్త నిధి కేంద్రంలో ప్రత్రికా ప్రతినిధి ఉర్లం.శివతేజ పెళ్లి రోజు సందర్భంగా నగరానికి చెందిన మదర్స్ లవ్ ఫౌండేషన్, భూలోకమాత సేవ సమితి సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సంస్థ సభ్యులు రక్తదానం చేసారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సమగ్ర శిక్ష సిఎంఓ పేడాడ.ప్రభాకర రావు మాట్లాడుతూ మనల్ని ప్రపంచానికి పరిచయం చేసిన ప్రతీ తల్లికి శతకోటి వందనాలని, డెలివరీ సమయంలో తల్లి పడిన కష్టం వర్ణించలేమని, ఆ సమయంలో రక్తమందక ప్రాణాలు సైతం కోల్పోతున్నారన్నారు. ఈ రోజు రక్తదానం చెయ్యటానికి వచ్చిన దాతలకు అబినందనలని, రక్త దాతలు లేకపోతే ఎన్నో ప్రాణాలు పోతాయని, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని, వారికి తక్షణమే రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మనందరిదన్నారు. రక్త సేవకి మించిన సేవ లేదని, అపోహాలు వీడి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మీ రక్తదానంతో పది మంది ప్రాణాలు కాపాడాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లైన్ క్లబ్



ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పొన్నాడ.రవి కుమార్ మాట్లాడుతూ సేవలకు ప్రతి రూపం ఉర్లం.శివతేజ అని, నిరంతరం ఏదో ఒక సేవలో ఉంటారని, అటువంటి వ్యక్తి లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ లో సభ్యులుగా ఉండటం ఆనందంగా ఉందని, ఆయన సేవలను గుర్తించి లైన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్మన్ గా బాధ్యతలు అందించామని, ఈరోజు ఆయన పెళ్లి రోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న మదర్ లవ్ ఫౌండేషన్ సుప్రజ రౌత్, భూలోకమాత ఫౌండేషన్ సమీర్, గొర్రల.భార్గవ్, ఐవిఎస్.హర్ష, బూసి.పృథ్వి, బోయిన.గుణదీపిక ఇతర సబ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న వేసవి ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని, రక్త కొరత లేకుండా ఇప్పటినుండే అవగాహన కల్పిస్తే యువత రక్తదానానికై ముందుకొస్తారన్నారు. అలాగే ఇప్పటివరకు డబ్బై సార్లు రక్తదానం చేసిన ఫౌండర్ హర్షను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం రక్త దాతలకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు, మదర్స్ లవ్ ఫౌండేషన్ సభ్యులు, భూలోకమాత ఫౌండేషన్ సభ్యులు, లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సభ్యులు, లైన్స్ రక్తనిధి కేంద్ర మేనేజర్ కొంతం. సునీల్, వందన తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 108 సిబ్బందికి శిక్షణ తరగతులు



**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** పలాస ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 108 సిబ్బందికి గురువారం జిల్లా ఏ.ఈ.ఎం.ఎస్ ఓ.ఈ జగన్ పర్యవేక్షణ లో ఆన్ జాబ్ ట్రైనర్ నెయ్యిల కృష్ణ శిక్షణ తరగతులు నిర్వహించారు. నూతన పోకడలకు అనుగుణంగా బేసిక్ లైఫ్ సపోర్ట్ తరగతులు నిర్వహించారు. ఎయిర్ వే మేనేజ్మెంట్,108 అంబులెన్స్ లో ఉండే పరికరాలు, మందులు వాటి ఉపయోగాల గురించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పలాస, టెక్కలి డివిజన్ పరిధిలోని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.



## అమీన్ సాహెబ్ పేట పాఠశాల తనిఖీ

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 6(వార్త):** అమీన్ సాహెబ్ పేట ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ కురమాన అప్పారావు ప్రార్ధన సమయానికి పర్యవేక్షించారు. పర్యవేక్షణలో విద్యార్ధుల తెలుగు అభ్యసన సామర్ధ్యాలను పరిశీలించి వెనుకబడిన విద్యార్ధులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసిందిగా ఉపాధ్యాయులని సూచించారు. పీఎం పోషణ రాగిజాగిరి విద్యార్ధులందరూ సమంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్ధులతో పాటు రాగిజాగిరని ఎంఈఓ కూడా తాగి విద్యార్ధులను ఆసక్తి కలిగించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## లోకశాంతి కోసం ప్రత్యేక పూజలు



**భామిని, ఫిబ్రవరి 6(వార్త):** భామిని మండలంలో పసుకుడి గ్రామంలో ఉన్న గోమాత సహిత శ్రీకృష్ణ చైతన్య స్వామికి మాఘమాసం, ఏకాదశి సందర్భంగా ఈ నెల 8వ తేదీన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ బెవర భార్గవ్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏకధాటిగా 24 గంటల పాటూ హరే రామ హరే కృష్ణ సంకీర్తిన భజన కార్యక్రమం ఉంటుందని సర్పంచ్ పేర్కొన్నారు. లోకశాంతి కోసం ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు సర్పంచ్ చెప్పారు.

## అరసాడలో తలే రాజేష్ పర్యటన

**వంగర, ఫిబ్రవరి 6(వార్త):** వంగర మండలం అరసాడ గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు ముని.వెంకటరావు కుమార్తె గీతామాధురి రజస్వల కార్యక్రమం గురువారం నాడు రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జి డా. తలే.రాజేష్ , ఎంపీపీ ఉత్తరావిల్లి.సురేష్ ముఖర్జీ , జడ్పీటీసీ కరణం. సుదర్శన రావులు అనంతరం వారు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పపాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా బ్రతికారని, తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి న నాటి నుండి రాష్టంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కో కొల్లాలని వారు దుయ్య బట్టారు. చంద్రబాబు పాలన వలన పెద్దలకే ఉపయోగకరము తప్ప, పేదవాడికి కడుపు మంటలు తప్పవని వారు ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో లచ్చాబుక్త.సత్యం నాయుడు,శాసుబిల్లి. బలరాం నాయుడు, కడగాన.రామారావు మాష్టర్, డొంక.శ్రీను, జిల్లా సోషల్ మీడియా వింగ్ అధ్యక్షులు యలకల.వాసు నాయుడు, జిల్లా కల్చరల్ వింగ్ అధ్యక్షులు డా. బి. నరేంద్ర కుమార్, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల్లో కోత తగదు: ఎంపీపీ



**వంగర, ఫిబ్రవరి 6(వార్త):** ప్రభుత్వం డీలర్లకు నిత్యవసర సరుకులుగోడౌన్ నుండి కోత విధిస్తూ సరుకులు చేరవేయటం పట్ల డీలర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఆయన మండల పరిషత్ ర్యాలయంలో గల తన ఛాంబర్లో విలే ఖర్ల సమావేశంలో మాట్లాడారు. బియ్యం లో ఒకే నెలలో భారీ స్థాయిలో ప్రతీ డిపోకు కూడా భారీ కోత విధించి డీలర్లకుచేరవేసినట్లు తమ దృష్టి కొచ్చిందని,దీంతో డీలర్లు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విధంగా పంపిణ చేయటం వల్లకొందరు డీలర్లుబియ్యం పంపిణీ చేయలేని పరిస్థితి కనిపిస్తుందని, ఇది ఆందోళన కలిగించే విషయంగా పేర్కొంటూ,ఈ విషయంలో పౌర సరఫరాల మంత్రి నాదెండ్లమనోహర్ కల్పించుకొని డీలర్లకు ఈ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతే కాకుండా జిల్లా కలెక్టర్ తదితర జిల్లా అధికారులు డీలర్లకు ఇబ్బందులు లేకుండా అవసర మైన బియ్యం వెంటనే సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయంలో అశ్రద్ధ చేయకుండా రేగిడి గోడౌన్ పరిధిలోఉన్నటువంటి వంగర మండలంలో గల 48 ఎఫ్పీ షాపులకు,రేగిడి మండలంలో 66 డిపోలకు సమన్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు.అంతే కాకుండా రేగిడి గోడౌన్ పరిధిలోగల రెండు మండలాల్లో గలకొన్ని డిపోలకు అదనంగా 10 శాతం బియ్యం కేటాయించారని, ఇందులో రేగి డి మండలం పరిధిలో గల 21 డిపోల డీలర్లకు, వంగర మండలంలో గల 48 ఎఫ్ పీ షాపులకు గాను ఒక్క వంగర డిపోకు ఈ 10 శాతం అదనపుబియ్యం పంపిణీ చేసినట్లుతెలిసిందన్నారు. ఈవిధంగా వంగరమండలంలో గల అన్నిడిపోలకు 10 శాతం బియ్యం కేటాయించి పంపిణీ చేసేటట్లు చూడాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.

# ఉద్దానం కిడ్నీ విషాదాలు కలిచివేశాయి

**- మాజీ మంత్రి డాక్టర్ సీదిరి**



**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** ఉద్దానం కిడ్నీ విషాదలు తన గుండెలు పిండేసిందిని, తనకు కలచివేసిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బద్రి కూర్మరావు మాస్టర్ రచించిన ఉద్దానం కిడ్నీ విషాదాలు పుస్తకాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దానంలో పట్టిపీడిస్తున్న కిడ్నీపై లోతుగా పరిశీలించి పుస్తకాన్ని రచించారని చెప్పారు. సామాజిక స్పృహతో ఇలాంటి వచ్చినోళ్ళు ఎన్నో చేయాలని కోరారు. ఉద్దనాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీ తరిమి కొట్టాలని చెప్పారు. కార్యక్రమంలో పలాస పట్టణ వైసిపి అధ్యక్షులు శిస్టు గోపి, వైసీపీ ఆప్షన్ సభ్యులు సంతోష్కుమార్, వైసీపీ అభిమానులు ఉన్నారు.

# కగార్ ఆపరేషన్ నిలిపివేయాలి

**-సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర**

**కార్యవర్గ సభ్యులు హరినాథ్**

**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్గఢ్ రాష్టంలో కగార్ పేరుతోజరుపుతున్న నర మేధం తక్షణం ఆపాలని, ఇది మావోయిస్టు లను అణిచే చర్యగా ప్రచారం జరపటంలో కేంద్రం చెప్తున్నా వాస్తవంగా ఈ చర్య గ్రీన్ హంట్ కంటే ప్రమాదకర మైనదిని , కగార్ పేరుతో అటవీ భూమిని భూగర్భ అటవీ ఖనిజ వృక్షసంపదతోపాటు కార్పొరేట్లకు అప్పగించడానికి సిద్ధమైందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి హరినాథ్ విమర్శించారు. బొడ్డపాడులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు అటవీ చట్టాలను పార్లమెంట్ సాక్షిగా కార్పొరేట్లకు అనుకూలంగా సవరణలు తెచ్చి కగార్ ఆపరేషన్ చేపట్టటం ద్వారా అటవీ ప్రాంతాల నుండి ఆదివాసీలను వారి గృహాలను అడవుల పై వారి యాజమాన్య హక్కును కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని హరినాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల విస్తీర్ణం కనీసం 30% ఉండాలని తద్వారా వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందనిపర్యావరణ వేత్తలు హెచ్చరిస్తుండగా మోడీ ప్రభుత్వం దానికి భిన్నంగా కార్పోరేట్ల ప్రయోజనాల కోసం పబ్లిక్ రంగాన్ని కారు చౌకగా ఆదానీ అంబానీలకు అప్పగించినట్లే అడవులపై ప్రభుత్వం తన హక్కును కోల్పోతూ కార్పొరేట్లకు సొంత ఆస్తిగా కట్టపెట్టేందుకు కగార్ ఆపరేషన్కు సిద్ధమయిందని హరినాథ్ ఆరోపించారు. ఇది పచ్చి దుర్మార్గమైన చర్య. ఇప్పటికే వాతావరణ కాలుష్యం పెరిగిపోతుందని చెప్పారు. ఓజోన్ పొర దెబ్బతిని సమతుల్యత లోపించిందని అన్నారు. అటవీ సంపద దేశ ప్రజలందరికీ హక్కుగా ఉంది. ఇంతకుముందు పాలకులు ఎవరు దాన్ని కార్పొరేట్ల పరం చేయటానికి సాహసించలేదని హరినాథ్ తెలిపారు. కన్నతల్లి కన్నా మిన్నగా చూసుకునే జీవనాన్ని ఇచ్చే అడవి నుంచి ఆదివాసీలను గెంటివేయటం ఏ మేరకు న్యాయం అని హరినాథ్ ప్రశ్నించారు. సామాజిక ఆస్తిఅడవులను పరిరక్షించేందుకు ఆదివాసీల హక్కులను కాపాడేందుకు ప్రాణాలను సైతం మూల్యంగా చెల్లిస్తున్న విప్లవకారులను "లెనిన్ చెప్పినట్లు స్థాయి సైన్యాన్ని బయట శత్రువు మీద కన్నా అంతరంగిక శత్రువు మీదనే ఎక్కువగా ఉపయోగిస్తుంది"అన్న వ్యాఖ్యలు నిజం చేస్తూమోడీ వేలాదిమంది బోర్డర్ ,సిఆర్పీ యఫ్



సైన్యాన్ని దింపి శత్రువుల పైయుద్ధం చేసినట్లు స్వదేశీ పౌరులపై కాల్పులు జరిపుతోందని హరినాథ్ ఆరోపించారు. ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని ప్రజలు ప్రజాస్వామికవాదులు పౌరహక్కుల సంఘాలు డిమాండ్ చేస్తూ, అడవులను పరిరక్షించుకుందామని హరినాథ్ విజ్ఞప్తి చేశారు.





## దేశ రక్షణకు అన్నదమ్ములు

**భామిని, ఫిబ్రవరి 6(వార్త):** దేశ రక్షణకు ఎంపికైన అన్నదమ్ములు. నిరుపేద కుటుంబం నేపథ్యం కలిగిన ఇద్దరు అన్నదమ్ములు దేశ సరిహద్దు లో దేశానికి సేవలందించాలని మమ్మర సాధన చేసి మొదటి ప్రయత్నంలో విజయం సాధించారు. వివరాల్లోకి వెళ్తే భామిని మండలంలో తాలాడ గ్రామానికి చెందిన వలురౌతు గోవిందరావు, జ్యోతి కుమారులు వలురౌతు ఉపేంద్ర, లోకేశ్వరరావు ఇద్దరు కుమారులు తల్లిదండ్రులకు వ్యవసాయ పనులుకు తోడ్పాటు అందిస్తూ బాలేర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్ భామిని ఏ.పి మోడల్ స్కూల్ లో పూర్తి చేసి సైన్యంలో చేరేందుకు సాధన చేస్తూ బోర్డర్ ఆఫ్ సెక్యూరిటీ, సెంట్రల్ సెక్యూరిటీ ఫోర్స్ ఎంపికయ్యారు. ఇద్దరు అన్నదమ్ములు ఎంపిక పట్ల గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎంపిక



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 6(వార్త):** కంచిలి పాస్టర్ ఎం. శ్రీకాంత్ చర్చిలో ఇచ్ఛాపురం నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది.టెక్కలి డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ చైర్మన్ బిషప్ డి.ఎస్.వి.ఎస్ కుమార్ నాలుగు మండలాల పాస్టర్స్ సమ్మతితో నియోజవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ ఏర్పాటు చేసారు. ఈ ఫెలోషిప్ మీటింగుకు 40 మంది పాస్టర్స్ ఇచ్ఛాపురం నియోజకవర్గం లో ఉన్న నాలుగు మండలాల్లో ఉన్న దైవ సేవకులు హాజరయ్యారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ, ప్రెసిడెంట్ గా బి. ప్రభుదాసు , కార్యదర్శిగా ఏ. సుందర్ రాజు , కోశాధికారిగా ఎం. పాల్ , సహ కార్యదర్శిగా వి. సాలెం లను , బిషప్. కుమార్ ఎదుట ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకోబడిన కార్యవర్గానికి శుభ అభినందనలు నుటెక్కలి డివిజన్ పాస్టర్ ఫెలోషిప్ కార్యవర్గం తెలిపింది.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం


## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వంగర, ఫిబ్రవరి 6(వార్త):** విద్యుత్తుకు అంతరాయం లేకుండా చెట్ల కొమ్మలను తొలగించడానికి నేడు ఉదయం 8:30 నుండి 1:30 గంటల వరకు 11%ఎజ% ఎమ్మెస్సార్ పురం ఫీడర్ లైన్ లో ఉన్నటువంటి గ్రామాలైన చిన రాజుల గుమ్మల, రాజుల గుమ్మడ, వి వి ఆర్ పేట, జై కే గుమ్మడ గ్రామాలకు వెళ్ళే లైన్ లో గల చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా విద్యుత్తును నిలుపుదల చేయడం జరుగుతుందని వంగర సబ్‌స్టేషన్ ఏఈ సాంబశివరావు గురువారం తెలిపారు. ఆయా గ్రామాలకు సంబంధించిన వినియోగదారులు గమనించాలని కోరారు.



# కిడ్నీ హాస్పిటల్ సిబ్బందికి జీతాలు

**-ఫలించిన ఎమ్మెల్యే శిరీష కృషి**

**పలాస, ఫిబ్రవరి 6(వార్త):** గడిచిన 15 నెలలుగా కిడ్నీ హాస్పిటల్ సిబ్బందికి జీతాలు పడకపోవడంతో ఆవేదనకు గురైన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి ఫలితంగా కిడ్నీ ఆసుపత్రి సిబ్బందికి జీతాలు విడుదల చేయడంలో ఎనలేని కృషి చేశారని కిడ్నీ ఆసుపత్రి సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. గురువారం 50 మంది సిబ్బందికి జీతాలు విడుదల కావడంతో ఎమ్మెల్యే శిరీషమ్మ కలిసి మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి రోగులకు సేలంధించామని తమ కష్టాన్ని గుర్తించి జీతాలు విడుదల చేసినందుకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోఎం స్వామి, విమనీషా, ఎన్ సంధ్యా రాణి, ఎస్ వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి చొరవతో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6(వార్త):** సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామపంచాయతీ లో మర్రిపాడు చిన్న మర్రిపాడు గ్రామాల లో ప్రజలు ఎలక్ట్రికల్ లో వోల్టేజ్ సమస్యతో అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సర్పంచ్ అట్టాడ రాంప్రసాద్ కల్పనాలు చొరవ తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు గారు దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు విద్యుత్ సమస్యపై స్పందిస్తూ వెంటనే ట్రాన్స్ఫర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు అచ్చం నాయుడు ఆదేశానుసారం ఈరోజు చిన్న మర్రిపాడు ,మర్రిపాడు గ్రామాల్లో ఎలక్ట్రికల్ ట్రాన్ఫర్లు ఏర్పాటు చేసి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి ఎలక్ట్రికల్ ఏఈ శివకుమార్ లైన్స్పెక్టర్ ఎల్లయ్య మర్రిపాడు గ్రామ సచివాలయ లైన్ మాన్ వినోద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# వైకాపా హయాంలో అక్రమాలు



**మందస, ఫిబ్రవరి 6(వార్త):** మందస మండలం హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన అధ్యక్షతన పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో మండల నాయకులు ,జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి తాతారావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బహాడపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి అయినటువంటి బొడ్డు ఉదయ్ కుమార్ ఎటువంటి పర్యావరణ అనుమతులు, భూగర్భ, ఖనిజ శాఖల అనుమతులు లేకుండా పచ్చని చెట్లతో ఉన్న నల్లబొడ్లూరులో సుమారు తొమ్మిది ఎకరాల కొండను పూర్తిగా ధ్వంసం చేయడమే కాకుండా ఆ ప్రక్కనే ఉన్న ఉద్దాన ప్రాజెక్ట్ మంచినీటి ట్యాంకుకు ముప్పు వాటిల్లేలా పూర్తిగా కొండను త్రవ్వి కంకర, రాయిని లక్షల రూపాయలకు అమ్ముకొని అప్పుడున్న అధికార వైసిపి పార్టీ నాయకులు సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. గత ఐదేళ్లు పలాస నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న శిరీష గారు పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ గ్రామ ప్రజలు రైతులు మరల ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి బొడ్డు ఉదయ్ కుమార్ కు రూ.3,65,34,792/- జరిమానా మైన్స్ అధికారులు విధించారన్నారు. మాజీ మంత్రి అప్పలరాజు పేటిఎమ్ బ్యాచ్ గత ఐదేళ్లు తప్పుడు పోస్టులు పెట్టిన సంగతి అందరికీ తెలుసునని, ఓటమిని జీర్ణించుకోలేక మళ్ళీ తన పేటీఎం బ్యాచ్ తో తప్పుడు పోస్టులు పెట్టిస్తూ వికృత చేష్టలకు పాల్పడుతున్నారన్నారని ఆరోపించారు. ఇటీవల పలాసలో ఇరుగుపొరుగు రెండు కుటుంబాల మధ్య జరిగిన తగాదాను టీడీపీకి ఆపాదించి సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తప్పుడు పోస్టులు పెట్టిన వారికి హెచ్చరిస్తున్నామని, మళ్ళీ ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే తగిన గుణపాఠం చెబుతామన్నారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, తమిరి భాస్కరరావు, బమ్మిడి కర్రయ్య, ముడుమంచి నవీన్ కుమార్, సిర్ల కృష్ణారావు, సాలిన మాధవరావు, మామిడి తాతారావు, మండల లచ్చయ్య, సాలిన జానకిరావు, బొంగు దామోదర్, కరగాన వాసు, బొడ్డు జగన్నాథము, కొత్ర వైకుంఠ రావు, సాలిన ఉమాపతి, సవర శంకర్రావు, బొడ్డు వాసు, అందాల గిరి, వేణు, దేబాసిస్ పండా, మురళి, బొడ్డు కాములమ్మ, బీజేపీ నాయకుడు పొందర దుదిష్టి, బర్ల కృష్ణారావు, సోపిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి




**మందస, ఫిబ్రవరి 6(వార్త):** మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటితో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మందస ఎస్.ఐ. కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందస మండలంలోని వీరగున్నమ్మపురం జిల్లా ఉన్నత పాఠశాలలో సంకల్పం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, చెడు అలవాట్లపై దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. తల్లిదండ్రులు ఆదేశాల మేరకు ఆయా విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడపవద్దని కోరారు. రోడ్డు ప్రయాణాలు చేసేటప్పుడు నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పీసీ కె. ఢిల్లేశ్వరావు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ ప్రతిష్ఠ

**వంగర, ఫిబ్రవరి 6(వార్త):** వంగర మండలంలోని కింజంగి ఆర్ ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కోదండరామాలయం ప్రతిష్టకార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ రోజు నుంచి శనివారం (8) వరకూ మూడు రోజులు ప్రతిష్ఠకార్యక్రమం జరగనుంది. గురువారం ఉదయం 9.10 గంటలకు ప్రతిష్ఠ కార్యక్రమం విఘ్నేశ్వరుని పూజలతో మొదలైన ప్రతిష్ఠా కార్యక్రమం సాయంకాలం 4 గంటల నుండి కులవృక్షం,శిఖరయంత్రంలకు పుణ్య స్త్రీ మహిళలు, కన్నె పిల్లలు ఊరేగింపుగా పూర్వ కలశ నీళ్ళ బిందెలతో వెళ్ళారు. వేదపండితులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.



# పిల్లలను టీవీ, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచండి

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 6(వార్త):** పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలోమండలం లోని దండుగోపాలపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆయా విద్యార్థుల ఇళ్ల సందర్శన కార్యక్రమం చేపట్టారు. హెచ్ ఎం చైతన్య సూచనలు మేరకు ఉపాధ్యాయులు నాలుగు బృందాలు గా ఏర్పడి రాత్రి వేల పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇళ్లకు రాత్రి 7నుంచి 9గంటల మధ్య వెళ్లి తల్లి దండ్రులకు పరీక్షలు తేదీలు తీసిలుకోవాల్సిన జాగ్రత్త లు తెలియ జేస్తున్నారు. వేకువజామున 4గంటలకు పిల్లలను నిద్రలేపి చదివించాలని, అలాగే టీవీ, సెల్ ఫోన్ లకు వారిని దూరంగా ఉంచాలని పలు సూచనలు ఉపాధ్యాయులు అందిస్తున్నారు. ఈ పరీక్షలు సమయం లో విద్యార్థులకు పోషకాహారం అందిస్తే వారు చదువు మీద మరింత శ్రద్ధ చూపుతారన్నారు. ఈ సందర్శన ప్రక్రియ పరీక్షలు ముగిసిన వరకు కొనసాగుతుందని హెచ్ ఎం అన్నారు. దీనివల్ల విద్యార్థులు లలో చైతన్యం వచ్చి చదువు పై ఎక్కువ శ్రద్ధ చూపుతారని అలాగే తల్లి దండ్రులు కూడా వారి భాద్యతలు గుర్తు చేయడం జరుగుతుందన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి పరిస్థితి విషమం

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి6 (వార్త):** స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పుష్కర వైన్స్ ఎదురుగా గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కస్పా గౌడో వీధికి చెందిన అశోక్ గౌడో (50)అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమంగా ఉండటంతో బెర్హంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టౌన్ హెచ్‌సి మామిడి విశ్వనాథం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టణ వైస్సార్సీపీ అధ్యక్షుడిగా పట్నాయక్

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి6 (వార్త):** పట్టణ వైస్సార్సీపీ అధ్యక్షుడిగా బలివాడ ప్రకాష్ పట్నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ఈయనే కొనసాగుతున్నారు. అలాగే మండల పార్టీ అధ్యక్షుడుగా ప్రస్తుత అధ్యక్షుడు తెలుకుంచి సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్ రెడ్డిని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. వీరి నియామకం పట్ల మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి రెడ్డి, నాయకులు పిలక సంతు రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546